


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 11-04-2025 | సంపుటి - 22 | సంచిక - 347 | రూ : 4 | పేజీలు: 8






## వై.ఎస్.భారతిపై అసభ్య వ్యాఖ్యలు చేసిన

# చేబ్రోలు కిరణ్ అరెస్టు

- తక్షణమే తెదేపా నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు
- ఆఘమేఘాలపై అరెస్టు చేసిన పోలీసులు
- నిందితుణ్ని తమకు అప్పగించాలంటూ గోరంట్ల మాధవ్ రభస
- పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఆయనపై కేసు..

**అమరావతి:** వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్ సతీమణి వై.ఎస్.భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌కుమార్‌ను గుంటూరు జిల్లా

తరువాయి 2లో

## అంబర్‌పేట పీటీసీలో ఎన్‌డీఆర్ఎఫ్ కేంద్రం

- 150 మంది సిబ్బందికి తాత్కాలిక వసతి
- ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్:** జాతీయ విపత్తు నిర్వహణ కేంద్రం (ఎన్‌డీఆర్ఎఫ్) తాత్కాలిక కేంద్రం త్వరలో హైదరాబాద్‌లో కొలువుదీరనుంది. 150 మంది రెస్క్యూ సిబ్బంది కోసం అంబర్‌పేట పోలీస్ శిక్షణ కళాశాల (పీటీసీ)లో వసతి సదుపాయం కల్పించాలని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా గురువారం

తరువాయి 2లో

# పెట్టుబడులు రూ.31,617 కోట్లు..

## ఉద్యోగాలు 32,633

- సంస్థల ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదం
- విశాఖలో రూ.1,370 కోట్లతో టీసీఎస్ కేంద్రం
- పెట్టుబడులు ఎంత ప్రధానమో.. కార్యరూపం దాల్చడమూ అంతే ముఖ్యం
- సీఎం చంద్రబాబు నిర్దేశం

**అమరావతి :** రాష్ట్రానికి మరో రూ.31,617 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. తద్వారా 32,633 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఆహారశుద్ధి, ఐటీ, ఇంధనం, ఐ అండ్ సీ రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయి. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో రూ.1,370 కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కేంద్రం ఏర్పాటు ప్రతిపాదననూ ఆమోదించింది. దానిలో 12,000 మందికి ఉద్యోగాలు

తరువాయి 2లో



## న్యూయార్క్‌లో హెలికాప్టర్ కూలి ఆరుగురి మృతి

న్యూయార్క్: న్యూయార్క్‌లో హెలికాప్టర్ కూలి ఆరుగురు మృతి చెందారు. హడ్సన్ నదిలో ఇది కూలిపోయిందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలంలో బోట్ల సాయంతో అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని వెల్లడించారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు పేర్కొన్నారు.





## భారత రాష్ట్రపతికి స్లొవేకియాలో గౌరవ డాక్టరేట్

- జాగ్వార్ కార్ల కర్మాగారం సందర్శన

2లో

## ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్‌ను సమర్థంగా తీర్చిదిద్దుతాం

- విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయండి
- ఏపీఎస్ఏసీపై సమీక్షలో మంత్రి లోకేశ్

2లో



## సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ

- నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు
- ప్రభుత్వ నిర్ణయం

**హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ) తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల

తరువాయి 2లో





# నా బ్రాండ్ యంగ్ ఇండియా..

- విద్య, ఉద్యోగావకాశాలే లక్ష్యం
- సర్కారు ఆధ్వర్యంలో ప్రీ స్కూళ్లు పెడతాం
- పిల్లలకు ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం
- పేదలకు మంచి విద్య అందించేందుకే ఈ ఆలోచన
- పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో

## అడ్డంకులు తొలగించి... వేగం పెంచండి!

- రాష్ట్రంలో జాతీయ రహదారులపై ఎన్‌హెచ్ఏఐకి కేంద్రం ఆదేశం
- ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనుల బిడ్‌లపై త్వరలో నిర్ణయం

**హైదరాబాద్:** రాష్ట్రంలోని పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న అడ్డంకులను తొలగించి, పనుల్లో వేగం పెంచడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా

తరువాయి 2లో



# పెట్టుబడులు రూ.31,617 కోట్లు.. ఉద్యోగాలు 32,633

(మొదటిపేజీ తరువాయి)

లభించనున్నాయి. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ రూ.4,200 కోట్లు, మా మహామాయ ఇండస్ట్రీస్ రూ.2,063 కోట్లు వంటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా..వాటిలో 57 సంస్థలకు సంబంధించిన రూ.4,71,379 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడులతో మొత్తం 4,17,188 ఉద్యోగాలు లభించనున్నాయి. వైకాపా అయిదేళ్ల పాలనలో కేవలం అయిదు ఎస్ఐపీబీ సమావేశాలు మాత్రమే జరగ్గా.. కూటమి అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించడం విశేషం.

### * ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకు భూములు: లోకేశ్

ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకు భూములు కేటాయించాలని సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్యమంత్రిని కోరారు. తక్కువ ధరకు భూములిస్తే మరిన్ని ఐటీ కంపెనీల్ని రాష్ట్రానికి ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. లోకేశ్ సూచనకు తగ్గట్లు ఐటీ విధానాన్ని సవరించి తీసుకురావాలని సూచించారు.

### * ఉత్పత్తి ఎప్పుడు ప్రారంభిస్తారో స్పష్టంగా కనుక్కోండి

రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంత ముఖ్యమో, అవి క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చడం అంతే ముఖ్యమని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏ ప్రాజెక్టుకైనా అనుమతిచ్చేటప్పుడే.. ఆ సంస్థ ఏ తేదీన ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న అంశంపై స్పష్టత తీసుకోవాలన్నారు. ఆ గడువుకు అనుగుణంగా దశలవారీగా ప్రాజెక్టులో పురోగతి ఉందో లేదో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి? అన్న అంశాలతో తదుపరి ఎస్ఐపీబీ సమావేశం నాటికి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందన్న వివరాలతో పోర్టల్ రూపొందించాలని స్పష్టం చేశారు.

## అడ్డంకులు తొలగించి... వేగం పెంచండి!

(మొదటిపేజీ తరువాయి)

శాఖకు కేంద్ర హోం శాఖ నుంచి ఆదేశాలు అందాయి. ప్రధానంగా ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం పనులకు 2024 డిసెంబరులో టెండర్లు పిలిచినా వాటిని ఇప్పటి వరకు తెరవలేదు. బిడ్లను 2025 ఫిబ్రవరి 17న తెరవనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొనడం గమనార్హం. భూసేకరణ, కేంద్ర మంత్రిమండలి ఆమోదం వంటి సమస్యలతో టెండర్లను తెరిచే ప్రక్రియను తరచూ వాయిదా వేస్తున్నారు. తాజాగా మరో నెల పొడిగించారు. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రిభువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల పొడవున ఉత్తర భాగం పనులను రూ.7,104.06 కోట్ల అంచనాతో చేపట్టాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. ఈ మార్గం వెంట ఎన్‌హెచ్ఏఐ మరోసారి ట్రాఫిక్ అధ్యయనాన్ని చేపడుతున్నట్లు సమాచారం. ఈ నివేదిక వచ్చిన తర్వాతే టెండర్లు తెరిచే అవకాశముంది. ఉత్తరభాగం పనులు మొదలయ్యాక దక్షిణభాగం పనులను ముందుకు తీసుకెళ్లేలా కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పనులను సైతం ఎన్‌హెచ్ఏఐ చేపట్టే అవకాశాలున్నాయి. ఈ పనుల డీపీఆర్ రూపకల్పనకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కన్సల్టెన్సీ సంస్థను ఖరారు చేసింది. కేంద్రం మళ్లీ డీపీఆర్‌కు టెండర్లు పిలుస్తుందా... లేదంటే రాష్ట్రం ఇచ్చే నివేదికతోనే ముందుకు పోతుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. హైదరాబాద్‌మన్నెగూడ జాతీయ రహదారిని 45 కిలోమీటర్ల పొడవుతో రెండు వరుసల నుంచి నాలుగు వరుసలకు విస్తరిస్తున్నారు. భూనిర్వాసితులకు ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. స్థానికంగా ఏర్పడుతున్న అడ్డంకుల కారణంగా పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల అవాంతరాల పరిష్కారంపై దృష్టి సారించింది. హైదరాబాద్‌విజయవాడ రహదారిని ఆరు వరుసలకు విస్తరించే పనులకు సైతం త్వరలోనే అడుగులు పడనున్నాయి. ఆరు నెలలుగా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. డీపీఆర్ అందగానే కేంద్రం టెండర్లకు వెళ్లే అవకాశముంది. హైదరాబాద్ శివారులోని దండుమల్కాపూర్ నుంచి విజయవాడ సమీపంలోని గొల్లపూడి వరకు మొత్తం 265 కిలోమీటర్ల మేర ఈ రహదారిని విస్తరించనున్నారు. ఇప్పటికే ఈ రహదారిలో 17 బ్లాక్‌స్పాట్‌లు (ప్రమాదకర ప్రదేశాలు) గుర్తించి రూ.325 కోట్లతో అవసరమైన చోట్ల వంతెనలు, ఇతర అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఖమ్మందేవరపల్లి నాలుగు వరుసల రహదారి, కర్నూలు (ఏపీ) రాయచూరు (జోగులాంబగద్వాల జిల్లా) జాతీయ రహదారుల పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయి. వీటిని గడువులోగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ఏఐ భావిస్తోంది.

## అంబర్‌పేట పీటీసీలో ఎన్‌డీఆర్ఎఫ్ కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేశారు. జూన్‌లోగా ఆ దిశగా ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టేందుకు ఉద్దేశించిన ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ విజయవాడ సమీపంలోని గన్నవరం కేంద్రంగా కార్యకలాపాలు సాగించేది. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో మణికొండలో ఉన్న షేక్‌పేట జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని అందుబాటులో ఉంచారు. అరకొర వసతుల మధ్య పరిమిత సంఖ్యలో మాత్రమే సిబ్బంది అక్కణ్నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ హమీదుల్లానగర్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ శిబిరం కోసం స్థలం కేటాయించారు. అందులో నిర్మాణాలు పూర్తయ్యేందుకు 34 ఏళ్లు పట్టే అవకాశముంది.

### సుదూరం నుంచి రాకపోకలతో జాప్యం

తెలంగాణలో ఎప్పుడైనా రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టాల్సివచ్చినప్పుడు సుమారు 315 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ బెటాలియన్ నుంచి రెస్క్యూ బృందాలు రావాల్సివస్తోంది. విపత్తుల సమయంలో గోల్డెన్ అవర్ (మొదటి గంట) కీలకం కావడం, వారు వచ్చేందుకు మూడు, నాలుగు గంటలకుపైగా సమయం పడుతుండటంతో కొన్ని సందర్భాల్లో అమూల్యమైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందం (ఎస్‌డీఆర్ఎఫ్)ను అందుబాటులోకి తెచ్చింది. ఈ విభాగానికి అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు ఎస్‌డీఆర్ఎఫ్‌తో కలిసి రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టేందుకు 150 మందితో కూడిన మూడు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అవసరమని ఉన్నతాధికారులు గుర్తించారు. ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనపై గత నెల 24న జరిగిన సమీక్ష సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. మూడు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలకు జూన్‌లోగా తాత్కాలిక సదుపాయం కల్పించాలని ఆ సమావేశంలో తీర్మానించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం అంబర్‌పేట పీటీసీలో తాత్కాలిక వసతి కేంద్రం ఏర్పాటుకు ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్ అంగీకరించారు.

## వై.ఎస్.భారతిపై అసభ్య వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అరెస్టు



(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో వై.ఎస్.భారతిని ఉద్దేశించి అతను చేసిన అసభ్య వ్యాఖ్యలను తెదేపా అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. కిరణ్‌కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ వెంటనే మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో కిరణ్‌పై బెయిల్‌కు వీల్లేని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదైంది. రంగంలోకిదిగిన పోలీసులు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడఇబ్రహీంపట్నం మధ్యలో కిరణ్‌కుమార్ ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి గుంటూరు తరలించారు. శుక్రవారం ఉదయం న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పంపింది. జగన్ సతీమణి భారతి, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ కుమార్ తెదేపా కార్యకర్త అయినప్పటికీ కూడా ఉపేక్షించలేదు. దాన్ని తీవ్రంగా పరిగణించి ఆఘమేఘాలపై చర్యలు చేపట్టింది. నిందితుడు కిరణ్‌కుమార్‌పై మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం (బీఎన్ఎస్ 79), వర్గాల మధ్య శతృత్వాన్ని ప్రేరేపించడం (బీఎన్ఎస్ 196(1)), అనుచిత వ్యాఖ్యలు (బీఎన్ఎస్ 353(1)), నేరపూరిత కుట్ర (బీఎన్ఎస్ 61 (2)), వ్యవస్థీకృత నేరం (బీఎన్ఎస్ 111(1)), ఐటీ చట్టంలోని సెక్షన్ 67 (ఏ) వంటి బెయిల్‌కు వీల్లేని సెక్షన్ల కింద కేసు పెట్టి అరెస్టు చేసింది. అరెస్ట్‌కు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తంచేస్తూ కిరణ్‌కుమార్ ఒక వీడియో విడుదల చేశారు. 'వైఎస్ భారతిగారు నన్ను క్షమించండి. మహిళలు అంటే నాకు గౌరవం ఉంది. నేను ఇంటర్వ్యూలో అసభ్యకరంగా మాట్లాడినందుకు మీ కాళ్లు పట్టుకుంటూ క్షమాపణలు కోరుతున్నా' అని ఆ వీడియోలో పేర్కొన్నారు.

## భారత రాష్ట్రపతికి స్లొవేకియాలో గౌరవ డాక్టరేట్

నిత్రా (స్లొవేకియా): ప్రజాసేవా రంగంలో విశిష్ట సేవలకుగానూ భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం స్లొవేకియాలోని 'కాన్‌స్టాంటిన్ ది ఫిలాసఫర్ యూనివర్సిటీ' నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. పాలన, సామాజిక న్యాయం, సమ్మిళిత వృద్ధి కోసం ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా దీనిని ప్రదానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం పేర్కొంది. విద్య, మహిళా సాధికారత, సాంస్కృతికభాషా వైవిధ్యాలను పరిరక్షించి ప్రోత్సహించడానికి ఆమె అవిరళ కృషి చేస్తున్నారని ప్రశంసించింది. ఈ సందర్భంగా ముర్ము మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయుల తరఫున తాను దీనిని స్వీకరిస్తున్నానని చెప్పారు. అస్తిత్వాన్ని తీసుకురావడంలో, విజ్ఞాన సంరక్షణలో భాషకున్న శక్తి అపూర్వమని అన్నారు. వ్యక్తిగత సాధికారతకే కాకుండా దేశాభివృద్ధికి విద్య ఒక సాధనమని చెప్పారు.

## సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. త్వరలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తామని, పిల్లలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి, టాస్ సంచాలకుడు శ్రీహరి తదితరులు సమావేశమై చర్చించారు.

### ఎన్ని పాఠశాలల్లో?

రాష్ట్రంలో 18,133 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలున్నాయి. వాటిలో 50కి మించి విద్యార్థులున్న పాఠశాలలు 6 వేలు మాత్రమే. ఇక 10 మంది, 20 మంది పిల్లలున్నవి వేల సంఖ్యలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎన్ని పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రవేశపెడతారో తెలియాల్సి ఉంది. మరోవైపు, దాదాపు 15 వేల అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో నడుస్తున్నాయి. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెడితే పాఠాలు బోధించేది అంగన్‌వాడీ టీచర్లా? లేక ప్రభుత్వ ఉపాధ్యాయులా? అనేది స్పష్టత రావాల్సి ఉంది. 202526 నుంచి మండలానికి ఒకట్రెండు పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెడతారని తెలుస్తోంది.

### విద్యార్థుల సంఖ్య పెరిగేనా?

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి కారణం ఆంగ్ల మాధ్యమం లేకపోవడమేనని ఉపాధ్యాయ సంఘాలు చెబుతుండటంతో 2022 23 నుంచి వాటిని ప్రారంభించారు. అయినా విద్యార్థుల సంఖ్య పెరగకపోగా, తగ్గుతూ వచ్చింది. పేరుకు తప్ప... ఆంగ్ల మాధ్యమంలో బోధన జరగకపోవడమే అందుకు కారణం. ఉపాధ్యాయ సంఘాలు మాత్రం పూర్వ ప్రాథమిక తరగతులు లేకపోవడం... తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించకపోవడం తదితర కారణాలను చూపుతున్నారు. విద్యా కమిషన్ సైతం ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టాలని ఇటీవల సూచించడంతో ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయం తీసుకుంది. దీనివల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుందా? అన్నది వేచిచూడాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్కో తరగతికి సగటున 6 లక్షల మంది విద్యార్థులున్నారు. ఒకటో తరగతిలో 6 లక్షల మంది చదువుతుండగా... వారిలో 1.66 లక్షల మంది (27.66%) మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. 201617లో అత్యధికంగా 2.89 లక్షల మంది ఉన్నారు. కరోనా సంవత్సరం (202021)ని పక్కనబెడితే ఈ సంవత్సరంలోనే అతి తక్కువ మంది విద్యార్థులున్నారు.

## ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్‌ను సమర్థంగా తీర్చిదిద్దుతాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ)ను సమర్థంగా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. వరదలు, తుపానుల వంటి విపత్తుల్లో రియల్‌టైం డేటాను ప్రభుత్వానికి అందించి కీలకపాత్ర పోషించాలని, విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయాలని ఏపీఎస్ఏసీ అధికారుల్ని ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఏపీఎస్ఏసీ విభాగంపై గురువారం ఆయన సమీక్షించారు. ప్రస్తుత ప్రాజెక్టులు, భవిష్యత్తులో చేపట్టబోయే వాటి గురించి అధికారులు లోకేశ్‌కు వివరించారు.

# స్లాట్ విధానంలో చకచకా రిజిస్ట్రేషన్

* తొలిరోజు 626 పూర్తి...
* పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 22 కార్యాలయాల్లో సేవలు
* అరగంటలోనే ముగిసిన ప్రక్రియ



హైదరాబాద్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన స్లాట్ విధానంలో చాలా వేగంగా రిజిస్ట్రేషన్లు చేశారు. సాధారణంగా దస్తావేజుల రిజిస్ట్రేషన్‌కు గంటన్నర నుంచి మూడు గంటల వరకు సమయం తీసుకుంటుండగా కొత్త విధానంలో అర గంటలోపే రిజిస్ట్రేషన్ పూర్తయింది. కొన్ని చోట్ల పది నిమిషాల వ్యవధిలోనే పూర్తికావడం విశేషం. పైలట్ ప్రాజెక్టు కింద 22చోట్ల స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. తొలి రోజు గురువారం స్లాట్ ద్వారా 626 రిజిస్ట్రేషన్లు పూర్తయినట్లు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రకటించింది.

### వెనక్కి పంపిన దాఖలాలు లేవ్...

పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం గంటల తరబడి వరుసలో వేచి ఉండే పరిస్థితి కనిపించలేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ చివరిదశకు వచ్చాక డాక్యుమెంట్లలో తప్పులు ఉన్నాయంటూ తిప్పి పంపిన దాఖలాలు లేవు. వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వం నిర్దేశించిన registration.telangana.gov.in వెబ్‌సైట్‌లో కావాల్సిన సమయానికి స్లాట్ నమోదు చేసుకున్నారు. ఆ సమయానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లి ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. సాధారణ పద్ధతిలో... డాక్యుమెంట్లతో భూ కొనుగోలుదారులు వచ్చి రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది. వారు అన్నీ పరిశీలించి పచ్చజెండా ఊపుతారు... లేదంటే కొన్ని సూచనలు చేస్తారు. ఆ తరువాతనే ఒక రోజు రిజిస్ట్రేషన్‌కు రావాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయం ఉంటోందని, కొన్ని కార్యాలయాల్లో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. వాటిని అరికట్టేందుకే స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఒక సబ్ రిజిస్ట్రార్ పరిధిలో రోజుకు 48 స్లాట్ల్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఎక్కువ రిజిస్ట్రేషన్లు అయ్యేచోట సబ్ రిజిస్ట్రార్లను ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచి స్లాట్ల సంఖ్యను పెంచారు.

### రెండు చోట్ల ఏఐతో రిజిస్ట్రేషన్లు

రిజిస్ట్రేషన్ల శాఖలో సరికొత్తగా ఏఐ సాంకేతికతతో సరూర్‌నగర్, చంపాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లావాదేవీలు ప్రారంభమయ్యాయి. ఈ రెండు చోట్ల స్లాట్ నమోదు చేసుకున్న వినియోగదారులకు ఏఐ సాంకేతికతనే కార్యాలయాల కేటాయింపు జరిగింది. సరూర్‌నగర్‌లో 23 రిజిస్ట్రేషన్లు జరగగా వాటిలో 8 వరకు చంపాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోనివి. చంపాపేటలో 15 జరగగా 3 సరూర్‌నగర్ ప్రాంతానివి ఉన్నాయి. కొత్త విధానంలో వేగంగా ప్రక్రియ పూర్తయిందని సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ శ్రీలత 'ఈనాడు'కు తెలిపారు.

### నిషేధిత భూములకు ఇక రిజిస్ట్రేషన్లు కావు

స్లాట్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అమల్లోకి తెచ్చిన సర్కార్... ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లు కాకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకునే సమయంలోనే సంబంధిత స్థలం నిషేధిత భూముల జాబితాలో (22 ఎ) ఉందా లేదా అనేది కంప్యూటర్ నెట్‌వర్క్ గుర్తిస్తుంది. ఒక వేళ పొరపాటున 22 ఎ జాబితాలో నమోదైన స్థలాలు ఉంటే రెవెన్యూ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) పొందిన తరువాతనే స్లాట్‌కు అవకాశం ఉంటుందని రిజిస్ట్రేషన్ల వర్గాలు వెల్లడించాయి.

### సిఫార్సులకు అడ్డుకట్ట: పొంగులేటి

సేవల్లో జాప్యాన్ని నివారించేందుకు, సిఫార్సులు, దళారుల జోక్యానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం స్లాట్ విధానాన్ని అమల్లోకి తెచ్చిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ప్రారంభమైన స్లాట్ సేవలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు.

# ఎక్సైజ్ సుంకం పేరిట సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్రం

**: గోశిక కరుణాకర్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరిట అదనపు భారం మోపి సామాన్యుడి నడ్డి విరుస్తుందని సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడి నెత్తిన బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ గుదిబండ భారాన్ని సామాన్య ప్రజలపై వేసిందని ఆరోపించారు. అంతర్జాతీయంగా చమరు ధరలు తగ్గినా, దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలు గంజి నీళ్లు కాచుకొని బ్రతుకే పరిస్థితులు లేవని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11సంవత్సరాల్లో వంట గ్యాస్ ధర 130శాతం, పెట్రోల్ 51శాతం, డీజిల్ ధర 74శాతం పెంచిందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వలన




పేద, మధ్యతరగతి ప్రజల పైన అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ పై రూ.50లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పెంచిన ధరలు తగ్గించేంత వరకు ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు ఎండి పాషా, నాయకులు బోయ యాదయ్య, భావండ్లపల్లి స్వామి, శ్రీను, మల్లేష్, పెంటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:ముస్తాబాద్ అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మల్లారెడ్డిపేట రిటైర్డు ఉపాధ్యాయుడు గరిపల్లి అశోక్ ఎగ్జామ్ ప్యాడ్స్‌ను గురువారం అందజేశారు. చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, కష్టపడి చదువుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యాయులు బాదమేని అంజా గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ప్రభాకర్ రెడ్డి, కె.మహేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమలత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కె.చంద్రశేఖర్ తదితరులున్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి శంకుస్థాపన



రాజాపేట, ప్రజాస్ఫూర్తి ": రాజపేట మండలం పాము కుంట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ సందర్భంగా గురువారం శంకుస్థాపన నిర్వహించారు. కుల పెద్దలు, గ్రామం పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాముకుంట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజాస్ఫూర్తి : కొలనుపాక గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు పట్టణంలో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,గారు పిఏసిఎస్ చైర్మన్ మొగులగని మల్లేష్ గౌడ్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : రాజపేట మండలం లో కొత్త జాల. జాల .బూరుగుపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు. ఎ. ఎం. సి. డైరెక్టర్లు పాల్గొన్నారు. తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే.. బిజెపి పోరాటం

- **11వ వార్డులో బిజెపి సమావేశం**
- **దూడల బిక్షం గౌడ్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే వరకు బిజెపి పార్టీ పోరాడుతుందని బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ అన్నారు. అర్హత ఉంది సంక్షేమ పథకాలు అందరి ప్రజలకు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 11వ వార్డులో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దూడల భిక్షం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు.. గెలిచాక తుంగలో తొక్కిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రూ.4వేల పింఛన్, ప్రతి మహిళకు నెలకు రూ.2500లు ఇస్తారని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర





ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చినటు హామీలను అమలు చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ , వనం ధనంజయ, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, తడక సురేఖ, గోశిక నీరజ, గోశిక భావనాఋషి గోషిక ధనుంజయ, చింతకింది సంపత్, గట్టు మొగలయ్య , మారగోని గణేష్, పాశం భారత్, పాండాల కిరణ్, రాజపేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వంట గ్యాస్, చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ

- **పేదలపై పన్నులు, సంపన్నులకు రాయితీలు నరేంద్ర మోడీ నయా వంచన పాలన..**

దమ్మపేట, ప్రజాస్ఫూర్తి; వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని, పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపుడి రాము , తీవ్రంగా విమర్శంచారు గురువారం నాడు కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దమ్మపేట మండల కేంద్రంలో, లింగాలపల్లి, జమేదారు బంజరు, గురవాయిగూడెం పార్కల గండి, గండుగలపల్లి గ్రామాలలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము: మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్లకు కొమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురుకుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్, వంట గ్యాస్, డీజిల్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడని అన్నారు. ప్రజల మస్థికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఇట్లా ప్రజలపై మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది ఏమిలేదని అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కాకా రమేష్, రామ రాముడు,చాపా ముత్యాలరావు,వాడే గిరి, సున్నం జగన్, సోయం సీతారాములు,తాటి ముత్యాలరావు, కేసరి చిన్న వెంకటేష్,కాకా మహాలక్ష్మి, వూకే సరస్వతి, వాడే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలి

**: డాక్టర్ చినుకుని శివప్రసాద్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హోమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలని తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. ప్రపంచ హోమియో దినోత్సవ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హోమియోపతి చికిత్స అత్యున్నత ఆదర్శమైన చికిత్స అన్నారు. ఆరోగ్యాన్ని వేగంగా, సున్నితంగా, శాశ్వతంగా పునరుద్ధించడానికి హోమియోపతి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. హోమియోపతి కేవలం వైద్య వ్యవస్థ మాత్రమే కాదని, ఒక జీవన విధానమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4కోట్ల ప్రజలకు చేరువయ్యే దిశగా హోమియోపతి వైద్యులు పనిచేయాలని, తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ప్రతి పీ హెచ్ సీ సెంటర్ హోమియో విభాగాన్ని ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

## మార్కులు వద్దు... గ్రేడింగ్ ముద్దు

- **డి ఈ ఓ కు మెమోరండం అందజేత**
- **బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జలందర్ రెడ్డి**



భువనగిరి టౌన్ ప్రజాస్ఫూర్తి పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానం లో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓ కు మెమోరెండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది, విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం, గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు. ఒకే జీపీఏ గా చూపించే వారిని ఇప్పుడు మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు. రాష్ట్ర లో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్, బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీస్ అధికారి సతీష్ కుమార్ సూచనలతో పాల్వంచ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది , వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు , సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్



తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంట పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ సతీష్ ,ఎస్సైలు సుమన్,బిక్షం,రాఘవ,రాజశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రావెల్ తోలకానికి లంచం డిమాండ్ చేసిన సీఐ

*** ఆధారాలతో పట్టించిన బాధితుడు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: గ్రావెల్ తోలకం కోసం డబ్బులు డిమాండ్ చేసిన సీఐను బాధితుడు ఆధారాలతో సహా పట్టించిన ఘటన బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... భద్రాచలం సర్కిల్ ఇన్ స్పెక్టర్ బరపటి రమేష్ గ్రావెల్ తవ్వకాల అనుమతి కోసం వచ్చిన వ్యక్తి నుండి రూ.30 వేల లంచం డిమాండ్ చేశారు. బేరసారాల అనంతరం రూ.20 వేలకు ఒప్పందం కుదరడంతో సీఐ గన్‌మెన్ రామారావు ద్వారా మరో వ్యక్తికి ఫోన్‌పే ద్వారా సీఐ అడిగిన డబ్బులను బాధితుడు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఈ మేరకు సీఐ, బాధితుడి మధ్య జరిగిన సంభాషణలతోపాటు



డబ్బులు పంపించిన ఫోన్‌పే వివరాలతో సహా బాధితుడు ఖమ్మం ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ పోలీసులు రంగంలోకి దిగి సీఐ రమేష్‌తోపాటు హెడ్ కానిస్టేబుల్ శంకర్‌ను ఏసీబీ డీఎస్పీ రమేష్ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

**సీఐపై అవినీతి అభియోగాలు**

లంచం ఇస్తేనే గ్రావెల్ తోలుకునేందుకు అనుమతులు ఇస్తామని చెప్పిన భద్రాచలం సీఐ రమేష్‌పై ఇప్పటికే పలు అభియోషాలు ఉన్నాయి. మొదటి నుంచి రమేష్ సర్వీస్ అవినీతిమయం అని పలువురు ఆరోపిస్తున్నారు. సదరు బాధితుడు లంచం ఇవ్వకుంటే కేసుల్లో ఇరికించి తోలు తీస్తానంటూ బెదిరించినట్లు బాధితుడు వాపోయాడు. సీఐ అవినీతి ద్వారా సంపాదించిన డబ్బుతో భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

*** పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు**

కొందరు పోలీసులు తమ హోదా, స్థాయిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా అక్రమంగా సంపాదిస్తున్నారని పలువురు బాదితులు వాపోతున్నారు. దీనికి నిదర్శనంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడాది వ్యవధిలో ఇద్దరు ఎస్సైలు, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించడం గమనార్హం. పోలీసు అధికారులు తమ గన్ మెన్లను, డ్రైవర్లను, ప్రైవేటు వ్యక్తులను మధ్యవర్తులుగా మార్చుకుని అందినకాడికి లంచం దండుకుంటున్నారని ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. ప్రజలకు అండగా ఉండాల్సిన పోలీసులే అడ్డదిడ్డంగా ఇలా అవినీతి అక్రమాలకు పాల్పడటం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు కఠినంగా శిక్షించాలని ప్రజలు, బాధితులు కోరుతున్నారు.

## శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజ



యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 10 ప్రజాస్ఫూర్తి : జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమ కులస్తులు డోళ్ల చాప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని, నెల్లుట్లలో ఇంత అంగరంగ వైభోపీతంగా బీరప్ప స్వామి గుడిని నిర్మాణం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు, కురుమ కులస్తులు విద్య రంగంలో రాజకీయ రంగంలో ముందుండాలని కోరారు, కురుమ కులస్తులకు ఎక్కడ ఇబ్బంది ఉన్నా నేను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందచేత



ప్రజాస్ఫూర్తి యాదాద్రి భువనగిరి జిల్లా :ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, కాంగ్రెస్ సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్ గార్ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులలైన అంగడి యాదమ్మ, సల్లూరి మల్లయ్య గార్లకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సంపద అంత దోచుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంపద సృష్టించి పేదలకు పంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సైదాపురం శాంతమ్మ, మండల నాయకులు బుగ్గ నవీన్, మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, సీనియర్ నాయకులు వట్టెపు శ్రీశైలం, కారె రమేష్, బొడ నరేష్, సిరిగిరి స్వామి, సిరిగిరి సారయ్య, బోడ శ్రీకాంత్, బుగ్గ మహేందర్, సుదగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను లూటి చేసి కార్పొరేట్ల ఖజానా నింపుతున్న మోడీ

*** అధిక ధరలతో దోపిడికి పాల్పడుతున్న కేంద్రంపై తిరగబడాలి***

*** పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాల ఉధృతిని పెంచుతాం***

*** గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ఖాళీ సిలిండర్లతో ర్యాలీ, ధర్నా***



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: గ్యాస్, ఇందన, నిత్యావసర సరుకుల ధరలను అడ్డుగోలుగా పెంచుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ఖజానాను నింపుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, నిత్యావసరాల ధరలు, ఇందన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ఖాళీ సీలిండర్లతో ర్యాలీ నిర్వహించారు, అనంతరం అమరవీరుల స్తూపం సెంటర్లో మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడేళ్ళ మోడీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతున్నారని, నిత్యావసరంగా ఉన్న వంట గ్యాస్ ధరను మునుపెన్నడూ లేని విధంగా పెంచి భారం మోపుతున్నారన్నారు. కార్పోరేట్ కంపెనీలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలను పెంచుకునే వెసులుబాటు కల్పించిన కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులు గ్యాస్ ధరల పెరుగుదలతోమరింత కష్టాల్లోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబ భారాన్ని మోసే మహిళలను ఇబ్బందుల్లోకి నెట్టివేస్తే వారి ఆగ్రహాన్ని పాలకులు చవిచూడక తప్పదని హెచ్చరించారు. పెంచిన గ్యాస్, పెట్రో ఉత్పత్తులు, నిత్యావసర సరుకులను సామాన్యులకు అందుబాటులోకి తేవాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామ హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు జి వీరాస్వామి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, రత్నకుమారి, ధనలక్ష్మి, జె గట్టయ్య, ధర్మరాజు, యూసుఫ్, పాటి మోహన్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, దుర్గ, విజయలక్ష్మి, శ్రీను, జహీర్, విజయలక్ష్మి, షమీమ్, రసూల్, వినయ్, చందర్, విన్నారని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

*** బిజెపి భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : గురువారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ఆవిర్భవ దినోత్సవాలలో భాగంగా" గావ్ చలో అభియాన్ "కార్యక్రమాన్ని గురువారం కొలనుపాక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు అదేవిధంగా స్వచ్ఛభారత్ తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోనీ పెద్దవాగు తోపాటు పితంబరం వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని అదేవిధంగా గ్రామంలో చెరువులు కుంటలు నింపాలని గృహ అవసర నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కొలనుపాక గ్రామాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని అన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు శ్యామల మాధవరెడ్డిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరాల శంకర్ , కార్యక్రమ కన్వీనర్లు బైరి మహేంద్రగౌడ్ శేషత్వ అమరేందర్ శ్రీకాంత్ ఉపాధ్యక్షులు మాస పేట రాజు కంతి రవి, నాయకులు మిట్టపల్లి భాస్కర్ సుదగాని రాజు గౌడ్ అంకం రాజు కళ్లెం యాదగిరి తేరాల నరసింహులు, గడ్డం సందీప్, కాంద్రాజు శ్రీను, రామకృష్ణ,గాజుల సారయ్య కృష్ణమూర్తి గాదే వాసు,రామకృష్ణ చౌడబోయిన భాను శివ తదితరులు పాల్గొన్నారు.

## మాలోత్ వినోద్ నాయక్ అధ్వర్యంలో బొమ్మల రామారం మండలంలో గావ్ చలో బస్తీ చలో



యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 10 ప్రజాస్ఫూర్తి : గురువారం మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ అధ్వర్యంలో చౌదర్ పల్లి గ్రామం లో కార్యక్రమ ఇంచార్జ్ కధూరి ఆచ్చయ్య, జిల్లా ఇంచార్జి సుర్వి శ్రీనివాస్ గౌడ్ గావ్ చలో బస్తీ చలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజెపి కాసం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను కలసి వారి సమస్యలు తెలుసుకుని కేంద్ర ప్రభుత్వం పథకాలు లేబర్ ఇన్సూరెన్స్ పిఎం కిసాన్ రేషన్ బియ్యం లో కేంద్ర ప్రభుత్వం వాటా ఎఫ్ సి ఐ మద్దతు ధరకు వడ్ల కొనుగోలు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా మల్లన్న దేవాలయాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ బాలరాజు,కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా మహేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్,రామా గౌడ్,బాలకృష్ణ, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,సాయి, సతీష్, గుండ్ల గోపాల్,నరిష్మా గౌడ్, కిసాన్ మోర్చా ప్రసిడెంట్ నరసింహ రెడ్డి,భాస్కర్, అంజి నాయక్, పరమేష్ నాయక్ , రమేష్ గౌడ్ , జహంగీర్,

## పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు



*** నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన న్యాయాధికారులు , పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు***

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పును వెల్లడించారు.

**కేసు వివరాలు ఇలా...**

ఇల్లందు మండలం తంగేళ్లగడ్డకు చెందిన భూక్య నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలయిన ఆరు సంవత్సరాల బాలికను,నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 04072024 తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయినాడు. ఇట్టి విషయమై బాలిక తండ్రి 2024 జూలై 5న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేయడమైనది. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహారిస్తున్న కొత్తగూడెం డిఎస్పి ఎస్కె.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టినారు.తదనంతరం ఇల్లందు డిఎస్పి చంద్రబాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. ప్రాసెక్యూషన్ తరపున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము గౌరవ జడ్జి భూక్యా నాగేష్‌నాగేశ్వరరావు పై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు , వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సత్యనారాయణ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి,భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కె అబ్దుల్ ఘని,కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావు లను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## కనులపండువగా వసంతోత్సవాలు ప్రారంభం..

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు గురువారం కనులపండువగా ప్రారంభమయ్యాయి. వసంత రుతువులో శ్రీమలయప్ప స్వామి వారికి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించేందుకు ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. తొలి రోజు సుగంధ పుష్పాలు పలు రకాల మధుర ఫలాలను స్వామివారికి నివేదించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఆస్థానం పూర్తయ్యాక మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 8 10 గంటల వరకు స్వామివారు స్వర్ణ రథంపై తిరు మాడవీధుల్లో విహరించనున్నారు.



# మళ్లీ "పుట్టుకొస్తున్న" కూనోకార్పస్ ప్రజల ఆరోగ్యాలు ప్రశ్నార్థకం

*** తొలగించకుండా.. నరికేసి వదిలేసిన వైనం..!**





ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పచ్చదనం ఫరిఢవిల్లాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా రోడ్ల వెంబడి, డివైడర్ల మధ్య, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వనాలలో విచ్చలవిడిగా కూనోకార్పస్ మొక్కలను నాటించింది. ఆ మొక్కలకు నీళ్లు పోయకపోయినా అంతెత్తున పెరిగాయి. కాగా కూనోకార్పస్ మొక్కలు ప్రజల ఆరోగ్యానికి చేటు చేస్తాయని, మొక్కల పుష్పాల నుంచి వచ్చే వాసన వల్ల ఆరోగ్యాలు క్షీణిస్తాయని పలువురు ఆరోగ్య నిపుణులు హెచ్చరించడంతో గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆయా మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జాతీయ రహదారిలోని డివైడర్, కొత్తగూడెం - పాల్వంచ, ఖమ్మం - కొత్తగూడెం వంటి రహదారుల వెంబడి డివైడర్లలో పాతుకుపోయిన కూనోకార్పస్ మొక్కలను మొదలు వరకు నరికేశారు. హమ్మయ్య ఇక మొక్కలు తొలగించారుకదా అనుకుంటే నెలలు గడవక ముందే మళ్లీ ఆమొక్కలు చిగురించడమే కాకుండా దట్టంగా పెరుగుతున్నాయి. అంతకు ముందు ఉన్న మొక్కల కంటే కూడా మరింత దట్టంగా డివైడర్లలో పెరుగుతుండటంతో తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన నెలకొంది.

*** తొలగించకుండా... నరికి వదిలేసిన వైనం..!**

ఎలాంటి నేలనోనైనా... ఎటువంటి పరిస్థితుల్లోనైనా పెరిగే కూనోకార్పస్ మొక్కల వల్ల అన్నీ నష్టాలే అని తెలియడంతో మొక్కలు తొలగించే పనికి ప్రభుత్వం పూనుకుంది. అయితే సదరు మొక్కలను మొదళ్ల వరకు నరికి వదిలేయడంతో అవి తిరిగి చిగురిస్తూ దట్టంగా పెరుగుతున్నాయి. వాస్తవానికి మొక్కలను వేళ్లతో సహా పెకిలించి తొలగిస్తే తప్ప అవి చనిపోయే పరిస్థితి లేదు. కాని కూనోకార్పస్ మొక్కలను నరికేసి వదిలేయడంతో అవి మళ్లీ పెరిగి ప్రజలకు అసౌకర్యంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు సదరు మొక్కలను వేళ్లతోసహా తొలగించి మళ్లీ అవి చిగురించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈత ఒక సాధనను పాఠ్యాంశంగా చేర్చాలి

*** సామాజిక కార్యకర్త ,పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఈత ఒక సాధన అని తెలియచేస్తూ కేంద్ర విద్యాశాఖ ,రాష్ట్ర విద్యాశాఖలు పాఠ్యాంశంగా చేర్చాలని సామాజిక కార్యకర్త ,పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా ఆర్.డి.ఓ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత సాధన తెలియక ఈ వేసవి సెలవుల్లో వందలాది మంది విద్యార్థులు బావుల్లో చెరువుల్లో కాలువల్లో గుంతల్లో పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠ్యాంశంలలో చేర్చి విద్యార్థులకు ఈత కూడ నేర్పించినట్లైతే సైన్స్ లో గాని సోషల్ లో రెండు మార్కులు ఇచ్చే విధంగా ప్రభుత్వ జి.ఓ వచ్చే విదంగా ప్రయత్నించాలన్నారు. వచ్చే వేసవికాలం సెలవుల్లో ఎంతోమంది విద్యార్థులు గ్రామాలకు వెళ్లి చనిపోయే ప్రమాదం ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరిచి ఈరోజు వరకు సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది విద్యార్థులు చనిపోయినట్లుగా రికార్డు చెబుతున్నాయన్నారు. దీనిని శ్రద్ధగా తమరు ప్రభుత్వానికి తన భాణీ విన్నవిస్తారని ఆశించగా దానికి ఆర్.డి.ఓ స్పందిస్తూ డివో కి తెలియచేసి ఇది మంచి కార్యక్రమం అని దీన్ని ప్రభుత్వాన్ని రికమండీ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలంటే ఈత తప్పని సరి అని ఆదేశాలు జారీ చేస్తే ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకొంటారని ఆశీస్తున్నాం

**నేడు జరగవలసిన డిగ్రీ పరీక్షలు బహిష్కరణ**

యాదాద్రి భువనగిరి, ప్రజా స్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరములుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వలన 2వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరగవలసిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించిన విషయం తెలిసినదే. అయినప్పటికీ నేటి వరకు కూడా ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం ఇచ్చినారు. తీయరి పరీక్షలను ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేవరకు నడపలేము అని భవనాల అద్దె చెల్లించే పరిస్థితి లేదని భవన యజమానులు కళాశాలలకు అద్దె చెల్లించలేదని తాళాలు వేసుకుంటున్నారు. ఇప్పుడున్న ఈ సంక్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేవరకు కళాశాలలో నడపలేమని అన్నారు. 11042025 న జరగవలసిన డిగ్రీ థియరీ పరీక్షలు బహిష్కరిస్తున్నామని మహాత్మా గాంధీ యూనివర్సిటి పరిధిలో జరగవలసిన 1వ 3వ 5వ సప్లమెంటరీ పరీక్షలు మరియు 2వ 4వ 6వ రెగ్యులర్ పరీక్షలను మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.

### గ్యాస్ ధరలు పెంచి

# ప్రజలపై భారాలు మోపిన కేంద్ర ప్రభుత్వం

*** పేదలను కొట్టి కార్పొరేట్లకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు**

*** సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: గ్యాస్ సిలిండర్ పై యాభై రూపాయలు పెంచి ప్రజలపై మరింత భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసిస్తూ స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు ాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సామాన్యులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని విమర్శించారు. ఒకవైపున ఉపాధి అవకాశాలు దెబ్బతిని కొనుగోలు శక్తి పడిపోయి ప్రజలు ధీనావస్థలో ఉంటే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం సిగ్గుచేటని విమర్శించారు. కాకుల్ని కొట్టి గద్దలకు పెట్టినట్లుగా పేదల పొట్ట కొట్టి కార్పొరేట్ లో బొజ్జ నింపుతున్నారని అందుకే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్నారని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గితే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గాలని కానీ దానికి భిన్నంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెంచడమే కాకుండా ప్రజలకు ఇస్తున్న సబ్సిడీని కూడా తగ్గించారని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలుస్తూ రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 400 కోట్ల భారం మోపుతున్నదని విమర్శించారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం హయాంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అదనంగా గ్యాస్ ధరలు కూడా పెంచి ప్రజలపై భారాలు మోపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు పెంచడం వలన సబ్సిడీ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భారమేనని అందుకని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను కలుపుకొని గ్యాస్ ధరలు పెంపుదలకు నిరసనగా కేంద్రంపై పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ వాంకుడోత్ కోబాల్ నాయకులు నందిపాటి రమేష్ వీరభద్రం కుమార్ ఎన్ఎస్ రాజు రామ్ చరణ్ ముతేష్ సలీం రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంస్కృతి పాఠశాల 15 వ వార్షికోత్సవ ఉత్సవాలు

*** నేటి విద్యార్థులు రాబోవు భావి తరాలకు మార్గదర్శకులుగా ఉండాలి**

*** జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**















జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : నేటి విద్యార్థులు రాబోవు భావి తరాలకు మార్గదర్శకులుగా ఉండాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి కూన మహాలక్ష్మీ నగర్,రాజీవ్ గృహకల్ప సమీపంలో గల సంస్కృతి పాఠశాల 15 వ (ఉత్సవ్) వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు, ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామేశ్వర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అహుతులను అలరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు పెదదోవ పడుతుండడం భాధకరమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యార్థులకు ఉన్నత విలువలతో విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారు ఉన్నతులుగా ఎదిగేందుకు ఉత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర జిల్లా ఉపాధ్యక్షులు బీర్రు ఆంజనేయులు,ఎస్.ఐ.శంకర్, ట్రాపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ నాయకులు వినోద్ జాదవ్,కోలా వెంకటేష్, నరసింహులు గౌడ్,దయాకర్, శ్రీశైలం,వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ చెప్యాల నరసింహులు గౌడ్,సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రోజా బాలరాజు గౌడ్, పలు పాఠశాలల కరస్పాండెంట్లు ప్రవీణ్,నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆ సీన్ చేస్తున్నప్పుడు భయపడ్డా...

**జాబిలి... ఈ మధ్య విడుదలైన 'కోర్ట్' సినిమాలో అందరినీ ఆకట్టుకున్న పాత్ర. తన నటనతో ప్రశంసలు అందుకున్న ఆ చక్కనిచుక్క కాకినాడ పిల్ల. ఈ సొగసరి తన గురించి పరిచయం చేసుకుంటోందిలా..**






హాయ్ అండీ.. నా పేరు శ్రీదేవి. ఇంటర్ సెకెండియర్ చదువుతున్నా. మా స్వస్థలం కాకినాడ. అమ్మానాన్నలిద్దరూ రియల్‌ఎస్టేట్ రంగంలో ఉన్నారు. ఒక అక్క. ఇదే మా కుటుంబం. నాకూ, మా అమ్మకూ నటన అంటే ప్రాణం. ఆ ఇష్టంతోనే ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేసేదాన్ని. అలా ఇప్పటి వరకూ దాదాపు ఆరువందలకు పైగా రీల్స్ చేసి ఉంటా.

### అవకాశం ఎలాగంటే...

చాలామంది 'కోర్ట్' నా తొలి సినిమా అనుకుంటున్నారు కానీ... ఇంతకన్నా ముందు వైష్ణవ్‌తేజ్ చేసిన 'ఆదికేశవ'లోనూ ఓ పాత్రలో కనిపించా. అయితే హీరోయిన్‌గా ఇదే తొలి సినిమా. కొన్నాళ్లక్రితం నేను ఇన్‌స్టాలో ఓ రీల్‌ను పెట్టా. అది అప్పట్లో బాగా ట్రెండ్ అయింది. దాన్ని యువరాజ్ అనే అతను చూశాడు. అతడు 'కోర్ట్' సినిమా దర్శకుడు అయిన జగదీశ్‌కు ఫ్రెండ్ కావడంతో నా గురించి చెప్పాడట. జగదీశ్ రాసుకున్న జాబిలి పాత్రకు నేను సరిగ్గా సరిపోతానని అనిపించి పిలిపించారు. గోదావరి యాసలో మాట్లాడటం కూడా నాకు ప్లస్ అయింది.

### అసలు ఊహించలేదు

హీరో నానీగారి బ్యానర్‌లో సినిమా అనగానే చాలా ఆనందం వేసింది కానీ నన్ను తీసుకుంటారని మాత్రం అస్సలు ఊహించలేదు. ఎందుకంటే... ఆడిషన్‌కు నాతోపాటు చాలామంది అమ్మాయిలు వచ్చారు. అందులో నటన వచ్చినవారూ ఉన్నారు. అప్పటికే కొన్ని సినిమాలు చేసినవారూ ఉన్నారు. అందుకే ఆడిషన్ ఇచ్చి వచ్చేశా. అయితే ఆ తరువాత నాకూ, రోషన్‌కూ మధ్య ఒకటి రెండు సీన్లు రిహార్సల్స్ చేయించారు. ఆ వీడియోను నానీగారికి చూపిస్తే నన్నే తీసుకోమని అన్నారట. ఆ తరువాత అప్పటివరకూ థియేటర్‌లో మాత్రమే చూసిన ఆయన్ని నేరుగా కలిశా. సినిమాకూ సంతకం చేశా.

### అందరూ మెచ్చుకున్నా...

ముందునుంచీ రీల్స్ చేయడం



వల్ల నాకు కెమెరా అన్నా, షూటింగ్ అన్నా పెద్దగా భయం కలగలేదు కానీ... ఈ సినిమాలో ఓ చోట శివాజీగారు నన్ను కిందపడేసి కొట్టే సీన్ ఉంటుంది. దాన్ని బాగా చేయాలని మనసులో పదేపదే అనుకోవడం వల్ల సీన్ పూర్తయ్యేంతవరకూ చెప్పలేనంత టెన్షన్ పడ్డా. సీన్ పూర్తి అయి, అందరూ మెచ్చుకుని చప్పట్లు కొట్టాకే హమ్మయ్య అనుకున్నా. ఇప్పుడు అంతా నా పాత్ర గురించే మాట్లాడుకుంటుండటంతో చాలా ఆనందంగా అనిపిస్తోంది.

### ట్వీట్లు మర్చిపోలేను

మా సినిమా విడుదల అయ్యాక... రవితేజ మొదలు అడివిశేష్, వెన్నెల కిశోర్ వరకూ అందరూ జాబిలిచందుల నటనతోపాటు మొత్తంగా సినిమా అద్భుతంగా ఉందని మెచ్చుకుంటూ ట్వీట్ చేయడం ఎప్పటికీగుర్తుపెట్టుకుంటా.

### ఫాలోవర్లు ఉన్నారు

ఇన్‌స్టా రీల్స్ చేయడం మొదలుపెట్టాక నేను అందరికీ తెలిశా. ప్రస్తుతం నా ఇన్‌స్టా పేజీకి నాలుగున్నర లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.

### అమ్మ వంటే ఇష్టం

నేను అవడానికి ఈతరం అమ్మాయిని అయినా కూడా అమ్మ చేసే చిక్కుడుకాయ కూర, బీన్స్ కర్రీ, సాంబారు, గుత్తి వంకాయ ఎక్కువగా ఇష్టపడతా.

### భక్తి ఎక్కువ

తీరిక దొరికితే చాలు.. డాన్స్ చేస్తా, రీల్స్ గురించి ఆలోచిస్తుంటా. వీటితోపాటు నాకు భక్తి కూడా బాగా ఎక్కువే. అందుకే తరచూ ఆలయాలకు వెళ్లిపోతుంటా. ముఖ్యంగా వారాహి అమ్మవారితోపాటు, శివుడినీ బాగా నమ్ముతా. మా కాకినాడలో ఉన్న వారాహి అమ్మవారి క్షేత్రానికీ.. సామర్లకోటలో ఉన్న పరమేశ్వరుడి ఆలయానికీ ఎక్కువగా వెళ్తుంటా.

# తక్కువగా... ఎక్కువ రకాలతో..!

**రెండు పదుల వయసులోనే కాదు, ఆరు పదుల్లోనూ అదే అందం, ఆరోగ్యం జపాన్ మహిళలది. మెరిసే చర్మం, తళుక్కుమనే ఆ ముఖం వెనక రహస్యమేంటో చూద్దాం!**



ఆరోగ్యకరమైన ఆహారపు టలవాట్లు, జీవనశైలి జపాన్ మహిళల సొంతం. ముఖ్యంగా ఇంట్లో తయారుచేసే సంప్రదాయపు వంటలకు వీళ్లు పెద్దపీట వేస్తారట. అది కూడా తాజాగా తయారుచేసుకుని మరీ ఆరగిస్తారట. ఈ అలవాటు అనారోగ్యాన్ని కలిగించే కొవ్వు, చక్కెర వంటివాటిని శరీరంలోకి చేరనివ్వవు. అంతేనా... సీజన్లలో దొరికేవాటికి మాత్రమే ప్రాధాన్యమిస్తూ, ఆయా వాతావరణాలకు తగినట్లుగా చేప, అన్నం, కూరగాయలు, పులియబెట్టిన పదార్థాలంటూ ఆహారాన్ని ఎంచుకుంటారట. దీంతో పోషక విలువలతోపాటు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటివి అంది ఆరోగ్యాన్ని కాపాడతాయి. అధికబరువు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను దరికి రానివ్వవు. అంతే కాదండోయ్... ఫాస్ట్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, రసాయనాలు వినియోగించే ఆహారాలకు వీళ్లు ఆమడదూరమట.

### తక్కువగా...

ప్లేటులో పదార్థాలన్నింటినీ వీళ్లు చిన్నచిన్న గిన్నెల్లో వడ్డించుకుంటారు. వీటిద్వారా ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజలవణాలు అంటూ శరీరానికి కావాల్సిన వాటిని సమానంగా అందేలా జాగ్రత్త పడతారు. ఇలా తక్కువ పరిమాణంలో ఎక్కువ రకాల ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యం సమన్వయం అవుతుంది. అంతేకాదు, ఒకేరకమైన ఆహారపదార్థాన్ని అదుపులేకుండా తినకుండా, రకరకాల పదార్థాలను తక్కువగా తీసుకోవడంవల్ల కెలోరీలు పెరిగే ప్రమాదమూ ఉండదు. అలాగే హడావుడిగా కాకుండా ఆహారాన్ని బాగా నమిలి తినడంవల్ల వీళ్ల జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది. ప్రశాంతంగా రుచిని ఆస్వాదించి మరీ తీసుకోవడంవల్ల ఆహారం సరిపోతుందో లేదో గుర్తించొచ్చు. దీంతో ఆహారంపై నియంత్రణ ఉంటుంది. అజీర్తితోపాటు అధిక బరువు వంటి సమస్యలూ దరిచేరవు. ఇక దినసరి వ్యాయామాన్ని జీవనశైలిలో వీళ్లు భాగంగా చేర్చుకుంటారు. ఉదయం నడక, సైక్లింగ్‌తోపాటు ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వీలైనంత దూరం నడిచి ప్రయాణించడానికే ఇష్టపడతారు. ఇది అధిక కెలోరీలను కరిగించి జీవక్రియను మెరుగ్గా జరిగేలా చేస్తుంది. తగినంత ఫిట్‌నెస్ సొంతమవుతుంది. ఈ అలవాట్లు బాగున్నాయి కదూ.

## జిన్‌పింగ్ చాలా స్మార్ట్..

**టారిఫ్ వార్ వేళ చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు**



**టాకీస్:** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై ట్రంప్ 125 శాతం ప్రతీకార సుంకాలు విధించగా.. ప్రతిగా అగ్రరాజ్యంపై చైనా 84 శాతం టారిఫ్‌లు విధించింది. ఈ టారిఫ్ వార్ వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. జిన్‌పింగ్ చాలా స్మార్ట్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.

'జిన్‌పింగ్ చాలా స్మార్ట్. తెలివైన వ్యక్తి. ఎప్పుడు ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు అమితమైన ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. సుంకాలపై వాళ్లు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. చైనాపై అధిక టారిఫ్‌లు విధించి మరీ ఆ దేశాధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించడం ఆసక్తికరంగా మారింది.

మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90 రోజులపాటు వాయిదా వేశారు. చైనా మినహా అన్ని దేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. చైనాపై మాత్రం వెంటనే పెంచిన సుంకాలు అమల్లోకి రాగా.. తాజా సవరింపులతో డ్రాగన్‌పై ప్రతీకార సుంకాలు గరిష్టంగా 125 శాతానికి చేరడం గమనార్హం. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది.

దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

## మార్కెట్‌ను షేక్ చేస్తున్న టాప్ ఫోన్స్..

**కెమెరా విషయంలో తగ్గేదేలే..!**



**న్యూఢిల్లీ:** ఇటీవల కాలంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం బాగా పెరిగింది. గతంలో కేవలం కాల్స్, మెసేజ్‌లకు మాత్రమే ఫోన్లు వాడేవారు. అయితే క్రమేపి పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అందరూ స్మార్ట్ ఫోన్స్ బాట పడుతున్నారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ లేకపోతే ఏమీ తోచదు అనే స్థితికి పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో యువత స్మార్ట్ ఫోన్స్‌లోని కెమెరాను చూసి కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు.

నథింగ్ ఫోన్ 2 ఏ ఫోన్ రూ.19,384కు కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ఓఐఎస్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన సెన్సార్ కెమెరాతో పాటు 32 ఎంపీ ఫ్రంట్ కెమెరాతో వస్తుంది. అయితే గైరో ఈఐఎస్‌తో 4కే వీడియో రికార్డింగ్ మృదువైన, అధిక-నాణ్యత వీడియోలను నిర్ధారిస్తుంది.

పోక్సో ఎక్స్7 స్మార్ట్ ఫోన్ ఇటీవల కాలంలో ది బెస్ట్ కెమెరాతో వచ్చే స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది. పోకో ఎక్స్7 ధర రూ.18,999. ఈ ఫోన్‌లో ఓఐఎస్‌తో 50 ఎంపీ ప్రధాన సెన్సార్, 8 ఎంపీ అల్ట్రావైడ్, మల్టీ షాట్స్ కోసం 2 ఎంపీ మాక్రో లెన్స్‌తో వస్తుంది. 20 ఎంపీ సెల్ఫీ కెమెరాతో సూపర్ ఫొటోలను ఆశ్వాదించవచ్చు.

రియల్‌మీ పీ3 5జీ ఫోన్ ఇటీవల కాలంలో మార్కెట్‌లో ది బెస్ట్ కెమెరా ఫోన్‌గా నిలిచింది. ఈ ఫోన్ ధర రూ.16,999గా ఉంది. స్మార్ట్ అండ్ క్లియర్ ఫొటోల కోసం పీడీఏఎఫ్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన కెమెరాను, పోర్ట్రెయిట్ షాట్ల కోసం 2 ఎంపీ డెప్త్ సెన్సార్‌తో వస్తుంది. 16 ఎంపీ సెల్ఫీ కెమెరా స్పష్టమైన సెల్ఫీలను పొందవచ్చు. 4కే వీడియో రికార్డింగ్ ఫీచర్ ఈ ఫోన్ ప్రత్యేకత.

రెడ్‌మీ నోట్ 14 స్మార్ట్‌ఫోన్ రూ. 17,999కు అందుబాటులో ఉంది. ఈ ఫోన్‌లో 50 ఎంపీ ఓఐఎస్‌తో ప్రారంభించిన ప్రధాన కెమెరా, 8 ఎంపీ అల్ట్రావైడ్, సౌకర్యవంతమైన షూటింగ్ కోసం 2 ఎంపీ మాక్రో లెన్స్‌తో వస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 20 ఎంపీ సెల్ఫీ కెమెరాతో మంచి నాణ్యతతో ఫొటోలను తీసుకోవచ్చు.

వివో టీ4ఎక్స్ ఫోన్ కేవలం రూ.13,999కు కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో పీడీఏఎఫ్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన కెమెరా, వివరణాత్మక పోర్ట్రెయిట్ల కోసం 2ఎంపీ డెప్త్ సెన్సార్‌తో వస్తుంది. 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా ద్వారా స్పష్టమైన సెల్ఫీలను తీయవచ్చు. అతి తక్కువ ధరకే 4కే వీడియో రికార్డింగ్‌కు మద్దతు ఇచ్చే ఫోన్‌గా నిలిచింది.

## ఆ మారుతీ కారుపై బంపర్ ఆఫర్..



**ఏకంగా రూ.లక్ష తగ్గింపు**

**న్యూఢిల్లీ:** భారతదేశంలోని అగ్రశ్రేణి కార్ల తయారీదారులు తమ కార్లను ఆకట్టుకునే ఆఫర్లుతో పాటు వివిధ రకాల డిస్కౌంట్లలో కస్టమర్లను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విభాగంలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి కూడా చేరింది. మారుతీ కంపెనీకు సంబంధించిన దాని హాట్ సెల్లింగ్ మోడల్‌లలో ఒకటైన ఫ్రాంక్స్ కారుపై మంచి డిస్కౌంట్లను ప్రకటించింది. మారుతీ ఫ్రాంక్స్ మోడల్‌పై మంచి ఆఫర్ కోసం ఎదురు చూస్తుంటే ఇదే సరైన సమయం. వివరాల ప్రకారం మారుతీ బ్రాండ్ ఫ్రాంక్స్ కారుపై దాదాపు లక్ష రూపాయలకు ప్రయోజనాలను అందిస్తోంది. ఫ్రాంక్స్ కారుపై ప్రకటించిన రూ.లక్ష డిస్కౌంట్స్‌లో రూ. 35,000 విలువైన నగదు తగ్గింపు, రూ. 43,000 విలువైన వెలాసిటీ కిట్ యాక్సెసరీ ప్యాకేజీ, రూ. 15,000 స్క్రాపేజ్ ప్రయోజనం, రూ. 10,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. ఈ ఆఫర్ ప్రస్తుతానికి ఏప్రిల్ నెల వరకు చెల్లుతుంది. అలాగే ఈ ఆఫర్ స్టాక్ లభ్యతను బట్టి కూడా ఉంటుంది. ఆసక్తి ఉన్న కస్టమర్లు సంబంధిత వివరాలను పొందడానికి సమీపంలోని అధీకృత డీలర్‌షిప్‌ను సందర్శించాలని మారుతీ ప్రతినిధులు చెబుతున్నారు. మారుతి సుజుకీ ఫ్రాంక్స్ ప్రారంభ ధర రూ. 7.52 లక్షలు కాగా, టాప్ మోడల్ రూ. 12.88 లక్షల వరకు (అన్నీ ఎక్స్-షోరూమ్) ఉంటుంది.

మారుతీ ఫ్రాంక్స్ కారు 10 కంటే ఎక్కువ వేరియంట్లలో అందుబాటులో ఉంది. కస్టమర్లు తమ అవసరానికి అనుగుణంగా పరిపూర్ణ ట్రిమ్‌ను ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ కారులో 2 పెట్రోల్, 1 సీఎన్‌జీ వేరియంట్‌లో అందుబాటులో ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఈ కారు మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది.

# చిన్నస్వామిలో ఆర్సీబీకి రెండో ఓటమి





**అర్ధ శతకంతో ఢిల్లీని గెలిపించిన రాహుల్..**

**బెంగళూరు:** ఐపీఎల్ 18వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగుతోంది. హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళ్లుతున్న ఢిల్లీ చిన్నస్వామిలో రాయల్ ఛాలెంజర్స్‌కు చెక్ పెట్టింది. పవర్ ప్లేలో కీలక వికెట్లు పడినా అదరని బెదరని కేఎల్ రాహుల్(93 నాటౌట్) అర్ధ శతకంతో విజృంభించాడు. సాధికారిక ఇన్నింగ్స్ ఆడి జట్టును ఆదుకున్నాడు. ట్రిస్టన్ స్టబ్స్(38 నాటౌట్)తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును గెలుపు బాట పట్టించాడు. దాంతో, ఢిల్లీ ఆడుతూపాడుతూ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. సొంత మైదానంలో వరుసగా రెండో ఓటమి మూగట్టుకుంది ఆర్సీబీ .

టేబుల్ టాపర్స్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ పైచేయి సాధించింది. సొంతగడ్డపై విజయం రెండో స్థానానికి ఎగబాకాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆశలపై నీళ్లు చల్లింది. తొలుత 163 చిన స్వల్ప ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఆదిలోనే కష్టాల్లో పడింది. 3 ఓవర్లకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. యశ దయాల్ బౌలింగ్‌లో ఫాఫ్ డూప్లెసిస్(2) రజత్ పటిదార్‌కు క్యాచ్ ఇచ్చాడు. కాసేపటికే ఫ్రేజర్ మెక్‌గుర్క్(7)ను భువనేశ్వర్ వెనక్కి పంపాడు. జితేశ్ శర్మ ఒడుపుగా అందుకున్నాడు. దాంతో, 10 వద్దనే ఢిల్లీ 2 కీలక వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్ అభిషేక్ పొరెల్(7), అక్షర్ పటేల్(15)లు ధాటిగా ఆడే క్రమంలో వికెట్ పారేసుకున్నారు. 54కే నాలుగు వికెట్లు పడిన ఢిల్లీని కేఎల్ రాహుల్(93 నాటౌట్)ఆదుకున్నాడు.

టాపార్డర్ వెనుదిరిగాక ఢిల్లీపై ఒత్తిడి పడింది. కానీ, రాహుల్ కూల్‌గా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. యశ్ దయాల్ వేసిన 14వ ఓవర్లో సింగిల్ తీసి అర్ధ శతకం సాధించాడు. 37 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో హాఫ్ సెంచరీ కొట్టి జట్టును ఆదుకున్నాడు. యువకెరటం ట్రిస్టన్ స్టబ్స్()తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. హేజిల్‌వుడ్ వేసిన 15వ ఓవర్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ బాది 22 రన్స్ రాబట్టాడు. మరోవైపు ట్రిస్టన్ స్టబ్స్(38 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించాడు. సుయాశ్ బౌలింగ్‌లో 4, 6 కొట్టిన ఈ చిచ్చరపిడుగు.. భువీ వేసిన 17వ ఓవర్లో రెండు ఫోర్లు సంధించాడు. అనంతరం దయాల్ బౌలింగ్‌లో 6, 4, 6 బాదిన రాహుల్ ఢిల్లీకి 6 వికెట్ల విజయాన్ని అందించాడు.

**సాల్ట్, డేవిడ్ దంచగా..**

చిన్నస్వామి మైదానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాపార్డర్ కుప్పకూలింది. టర్నింగ్ పిచ్ మీద ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్లు రెచ్చిపోవడంతో పెవిలియన్‌కు క్యూ కట్టారు. పవర్ ప్లేలో ధాటిగా ఆడిన ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(37) టాప్ స్కోరర్. పవిప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడిన రజత్ పటిదార్(25), విరాట్ కోహ్లి(22)లు విఫలమయ్యారు. అయితే.. టిమ్ డెవిడ్(37 నాటౌట్) మెరుపు బ్యాటింగ్‌తో బెంగళూరును ఒడ్డున పడేశాడు. డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన అతడు 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాది జట్టు స్కోర్ 160 దాటించాడు. డేవిడ్ అద్భుత హిట్టింగ్‌తో ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది.

**దయచేసి వేధించకండి..**

## నేను ఎప్పటికీ ధోనీ అభిమానినే..!



**చెన్నై:** ఐపీఎల్ 18వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ నిరాశపరుస్తోంది. టాప్ ఆటగాళ్లతో పాటు మాజీ సారథి ఎంఎస్ ధోనీ మునపటిలా చెలరేగి ఆడకపోవడం సీఎస్కే విజయాలపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో చెన్నై మాజీ ఆటగాడు అంబటి రాయుడు కామెంటరీ బాక్స్‌లో మహీ భాయ్ గురించి మాట్లాడిన మాటలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాంతో, నాలుక్కరచుకున్న రాయుడు దిద్దుబాటు చర్యలకు దిగాడు. తాను ధోనీకి వీరాభిమానిని అని.. సీఎస్కే ఈసారి కూడా ట్రోఫీ గెలవాలని కోరుకుంటున్నానని తన ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించాడీ సీఎస్కే మాజీ క్రికెటర్.

నేను గతంలో, ఇప్పుడు, ఇకముందు ధోనీకి అభిమానినే. ఎవరు ఏమనుకున్నా నేను తాలాకు పెద్ద ఫ్యాన్. ఈ విషయంలో సందేహం అవసరం లేదు. కాబట్టి దయచేసి డబ్బులు ఖర్చుపెట్టి అనవసర ప్రచారం చేయకండి. ఆ డబ్బులను ఏదైనా ఛారిటీకి ఇవ్వండి. అలా చేస్తే ఎంతోమంది పేదలకు మేలు చేసిన వాళ్లవుతారు అని తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు రాయుడు.

అసలేం జరిగిందంటే.. పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 220 పరుగుల ఛేదనలో సీఎస్కే చిత్తుగా ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే ఔటయ్యాక ధోనీ క్రీజులోకి వచ్చాడు. మామూలుగా అయితే.. 7వ స్థానంలో మైదానంలోకి వచ్చే తాలా.. జట్టును గెలిపించాలనే లక్ష్యంతో ముందుగానే క్రీజులోకి దిగాడు. ఆ సమయంలో కామెంటేటర్ నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ మైక్ అందుకొని.. 'వడివడిగా మెట్లు దిగి బ్యాటింగ్ చేసేందుకు వచ్చేస్తున్నాడు. అతడి తీరు చూస్తుంటే పరుగుల వరద పారడం ఖాయం ఉంది' అని అన్నాడు.

కామెంటేటర్ అయిన అంబటి రాయుడు మాట్లాడుతూ.. 'మీరు ధోనీ క్రికెట్ ఆడడానికి బదులు యుద్ధం చేసేందుకు మైదానంలోకి వస్తున్నాడు అన్నట్టుగా చెబుతున్నారు. నాకైతే ధోనీ చేతిలో బ్యాటు కాదు కత్తి పట్టుకొని వస్తున్నట్టు అనిపిస్తోంది. ఈ రోజు అతడి కత్తి విధ్వంసం సృష్టిస్తుంది. ధోనీ నడక చూడండి. గత మ్యాచ్‌లో అతడు ప్రశాంతంగా క్రీజులోకి వచ్చాడు. ఈసారి మాత్రం అలాకాదు. వామప్ మ్యాచ్‌లో సైతం మోకాలికి వేసుకొనే నల్లని పట్టీ కూడా తీసేసి ఆడాడు. ఈరోజు కచ్చితంగా మనమందరం ఎదురుదాడికి దిగే ధోనీని చూస్తాం' అని జోష్‌గా చెప్పాడు. అయితే.. సిద్ధూ కలగజేసుకొని.. 'హలో గురూ ధోనీ క్రికెట్ ఆడేందుకు మాత్రమే వస్తున్నాడు. యుద్ధం చేయడానికి కాదు' అని ఘాటుగా స్పందించాడు.

## చెన్నై కెప్టెన్‌గా మళ్లీ ధోనీ..!



**ఐపీఎల్ నుంచి రుతురాజ్ ఔట్..**

**చెన్నై:** ఐపీఎల్ 18వ సీజన్‌లో వరుస పరాజయాలతో సతమతం అవుతున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు పెద్ద షాక్. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అనూహ్యంగా మెగా టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అతడు సీజన్ మొత్తానికి దూరం కానున్నాడు. దాంతో, మళ్లీ ధోనీ చెన్నై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అనుభవజ్ఞుడైన మహీ భాయ్ సారథ్యంలో సీఎస్కే తర్వాతి పోరులో బరిలోకి దిగనుంది.

## 2028లో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్..

**ఆరు జట్లతో టీ20 ఫార్మాట్**



**న్యూఢిల్లీ:** 2028 సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో .. క్రికెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఆ మెగా ఈవెంట్‌లో మహిళల, పురుషులకు చెందిన ఆరేసి జట్లు పాల్గొననున్నాయి. దీన్ని ఒలింపిక్ కమిటీ బుధవారం కన్ఫర్మ్ చేసింది. దాదాపు శతాబ్దం కాలం నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్ లేదు. చివరిసారి 1900వ సంవత్సరంలో పారిస్‌లో జరిగిన క్రీడల్లో క్రికెట్ ఆడారు. అప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్ జట్ల మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది.

టీ20 ఫార్మాట్‌లో ఆరు జట్లతో క్రికెట్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళల, పురుషుల విభాగాల్లో క్రికెట్ ఆడనున్నారు. ప్రతి విభాగంలోనూ 90 మంది అథ్లెట్ల కోటాను నిర్ధారించారు. ప్రతి జట్టు 15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మండలిలో మొత్తం 12 పూర్తి సభ్యత జట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీ, జింబాబ్వే దేశాలు ఉన్నాయి. వీటితో పాటు 94 అసోసియేట్ సభ్య దేశాలు ఉన్నాయి.

ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో పురుషుల విభాగంలో ఇండియా, మహిళల విభాగంలో న్యూజిలాండ్ ప్రపంచ విజేతలుగా ఉన్నాయి. ఈవెంట్ ప్రోగ్రామ్‌ను, అథ్లెట్ కోటాను .. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదం తెలికింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగే క్రీడల్లో కొత్తగా అయిదు ఆటలకు అవకాశం కల్పించారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోసీ, స్క్వాష్‌లకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. క్రికెట్ మ్యాచ్‌లు జరిగే వేదికలను ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. ఒలింపిక్స్ సమీపిస్తున్న సమయంలో షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు చెప్పారు.

# క్యూట్ కళ్యాణి ప్రియదర్శన్




టాకీస్: ఇప్పటికే చాలా మంది మలయాళ ముద్దుగుమ్మలు టాలీవుడ్ లో సినిమాలు చేసి రాణించారు. అలాంటి వారిలో కళ్యాణి ప్రియదర్శిని ఒకరు. ఈ చిన్నది తన అందంతో, నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఈ బ్యూటీ అందానికి ఫిదా కానీ కుర్రాడు ఉండడు. కళ్యాణి ప్రియదర్శిని తెలుగులో హలో సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఇప్పటికే చాలా మంది మలయాళ ముద్దుగుమ్మలు టాలీవుడ్ లో సినిమాలు చేసి రాణించారు. అలాంటి వారిలో కళ్యాణి ప్రియదర్శిని ఒకరు. ఈ చిన్నది తన అందంతో, నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఈ బ్యూటీ అందానికి ఫిదా కానీ కుర్రాడు ఉండడు. కళ్యాణి ప్రియదర్శిని తెలుగులో హలో సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాలో అక్కినేని యంగ్ హీరో అఖిల్ హీరోగా నటించాడు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. కానీ కళ్యాణి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ మూవీ తర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది ఈ అమ్మడు. హలో సినిమా తర్వాత శర్వానంద్ రణరంగం, తేజ్ చిత్రలహరి సినిమాలతో ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో అంతగా సినిమాలు చేయడం లేదు. కానీ మలయాళంలో మాత్రం ఈ భామ వరుసగా సినిమాలు చేస్తోంది. ఇక ఈ చిన్నది గ్లామర్ షోకు దూరంగా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అక్కడ వరుస సినిమాలతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. ఈ బ్యూటీ ఆచి తూచి సినిమాలు చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పిక్స్ షేర్ చేస్తుంది కళ్యాణి. తాజాగా ట్రెడిషనల్ లుక్ లో క్యూట్ గా ఉంది ఈ చిన్నది. ఈ అమ్మడి ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

### రవితేజ 'మాస్ జాతర' నుంచి
## ఫస్ట్ సింగిల్ అప్‌డేట్




**టాకీస్:** మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.

తు మేర లవర్ అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాలో రవితేజ క్లాసిక్ పాటలలో ఒకటైన ఇడియట్ సినిమాలోని చూపులతో గుచ్చి గుచ్చి చంపకే పాటను ఇందులో రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. ఇక టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.



## వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్
### యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ

**టాకీస్:** రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.




## రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సీరిస్ 2

టాకీస్: వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు- అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

## మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాకీస్: టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.



## విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్

**టాకీస్:** మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు.

## కథాబలం లేకుండా కామెడీ చేయాలనుకున్నారు
### తికమక పెట్టించిన జాక్



**టాకీస్:** సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు- కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.